**ఇంజనీర్ పాండురంగం కొంచెం నిజాయితీపరుడని ఈమధ్యనే ఆదిలాబాద్‌కు బదిలీ చేశారు. జిల్లా పరిషత్‌లోని నీటిపారుదల శాఖలో ఆయన తీవ్రంగా ఫైళ్ళన్నీ తిరగేస్తున్నాడు.**

ఎదురుగా టేబుల్‌పై దేవరపల్లి గ్రామస్తులు పెట్టుకొన్న 'పిటిషన్' దీనంగా రెపరెప లాడుతోంది. ఆ పిటిషన్‌లో ఆ గ్రామస్తులు ఇలా మొర పెట్టుకున్నారు :




"మా గ్రామంలో చరువు త్రవ్వడానికి ప్రభుత్వం ఐదేళ్ళ క్రింద పదివేల రూపాయలను మంజూరు చేసింది. ఇంతవరకు చెరువు త్రవ్వలేదు. వెంటనే ఆ చెరువు పని పూర్తిచేయవలసిందని మనవి."

ఇంజనీర్ పాండురంగంకు దేవరపలి చెరువు త్రవ్వకం ఫైలు చివరికి దొరికింది. చెరువు త్రవ్వకానికి సంబంధించిన ఎస్టిమేటు, త్రవ్వినందుకు జరిగిన ఖర్చు, చెరువు చివరికి గ్రామస్తుల వాడకానికి సిద్ధమైపోయిందని కాగితాలు ఫైలులో శుభ్రంగా సాక్ష్యంగా వున్నాయి.

చెరువు ఈనాటికీ త్రవ్వలేదని గ్రామస్తుల పిటిషన్. ప్రక్కనే పదివేలు ఖర్చు చేసి చెరువు పూర్తిచేశారన్న కాగితాల కట్ట.

పాండురంగం ఆ ఫైలు పుచ్చుకొని జీపులో దేవరపల్లికి బయలుదేరాడు. ఎక్కడా చెరువు ఆచూకీ లేదు. గ్రామం చుట్టు తిరిగాడు. జీపు వెనకాల రేగుతున్న దుమ్ము—దిశ మొలలతో పరిగెత్తుకొసున్న పిల్లలు వెనకాలే మిగిలిపోయారు.

ఆదిలాబాద్ టవున్‌లో నీటిపారుదల శాఖ కార్యాలయంలో ఇంజనీరు పాండురంగం చాలా సీరియస్‌గా మరో కొత్త ఫైలుకు ఊపిరిపోశాడు. ఆయన పై అధికారులకు ఇలా వ్రాశాడు: "దేవరపల్లి గ్రామంలో పదివేల ఖర్చుతో చెరువు త్రవ్వకం జరిగింది. కానీ ఆ చెరువులో నీరు నిలిచిపోయి దోమలను పెంచుతున్నది. గ్రామస్తుల ఆరోగ్యం కాపాడాలంటే, ఆ చెరువును పూడ్చవలసిన అవసరం వుంది. మా ఎస్టిమేషన్ ప్రకారం ఆ చెరువును పూడ్చటానికి ఐదువేల రూపాయలు అవసరం. వెంటనే ఐదువేల రూపాయలను మంజూరు చేయవలసిందని మనవి."

కొంతకాలం కాగానే ఇంజనీర్ పాండురంగం చేతుల్లోకి చెరువు పూడ్చే పని నిమిత్తం ఐదువేల రూపాయలు సజావుగా చేరుకున్నాయి. ఆయన తెరిచిన కొత్త ఫైలు ఐదువేలు మింగి ఆఫీసు అలమారాలో శాశ్వతంగా నిదురపోయింది.

దేవరపల్లి గ్రామస్తులు మా చెరువు సంగతి ఏమిటంటూ పై అధికారులకు మరోపిటిషన్ పెట్టుకున్నారు. ఇంజనీర్ పాండురంగం మరికొంచెం నిజాయితీ పరుడని మరొక జిల్లాకు ప్రమోషన్‌పై వెళ్ళిపోయాడు.




"పదింటికి రావాల్సిన సుబ్బారావు పదకొండు అయినా ఇంకా రాలేదేవిటి చెప్మా!" అనుకుంటూ ఏ క్షణాన్నైనా 'బజ్జర్' శబ్దం అవుతుందేమోనని ఈజీ చైర్‌లో పడుకుని సీలింగ్ ఫాన్‌వైపు చూస్తున్నాను.

"బహుశా బస్సు రావడం ఆలస్యమైందేమో? రాజమండ్రిలో ఉదయం 8-20కి బయల్దేరిన నాన్‌స్టాప్ ఎక్స్‌ప్రెస్ బస్సు, పావుతక్కువ పది ప్రాంతాల్లో కాకినాడ వచ్చేస్తుంది. పోనీ ఏ పదో - పదిహేనో నిముషాలు ఆలస్యమైనా, బస్సుస్టాండులో దిగి, రిక్షాలో 'జగన్నాయకపురం' చేరటానికి ఇరవై నిముషాలుచాలు. అలా చూసుకున్నా, పదిన్నరకైనా వచ్చేయాల్సింది సుబ్బారావు. ఒకవేళ ప్రోగ్రాంకానీ కాన్సిల్ చేసుకున్నాడా? అదేంలేదే. నిన్న ఉదయమేగా రాజమండ్రి నుంచి STD చేసి మరీ చెప్పాడు...."బస్సు స్టాపుక్కూడా రావద్దు.... నేనే వచ్చేస్తాను బస్సుదిగి.... నువ్వు ఇంట్లోనే కూర్చుని నా కోసం చూస్తూ వుండు, అంతేచాలు," అన్నాడు.

చేతినున్న "ఎలక్ట్రానిక్ డిజిటల్ వాచ్" టైము పదకొండున్నర చూపెడుతోంది.

కొంపదీసి, బస్సుక్కానీ 'యాక్సిడెంట్' కాలేదుగదా? ఏమో. ఏం చెప్పగలం? ఈ రోజుల్లో మనుషులు చేసే పాపాల్తో పాటు ప్రమాదాలు పెచ్చు పెరిగి పోతున్నాయి. ఆలోచించినకొద్దీ తలనొప్పి, లేనిపోని అనుమానాలు, అలాగని ఆలోచించకుండా వూరుకోలేను.

అయినా, సుబ్బారావు చాలా మంచివాడు. అటాంటివాడికి ఎట్లాంటి ప్రమాదం జరుగదు. అలాగయితే ప్రమాదాల్లో చిక్కుకున్న వాళ్ళంతా చెడ్డవాళ్ళనా? అలా కాకపోయినా, సుబ్బారావు మంచివాడు కనుక, యింత త్వరగా, అకస్మాత్తుగా చచ్చిపోవటానికి వీల్లేదు. ఇదెక్కడి





మిషర్ సింహం

ఫొటో : జి. ఇస్మాయిల్, సత్తెనపల్లి

గాథావళి

## యమునాబాయ్ దీక్షిత్

చింతా దీక్షితులుగారు, చలంగారు గుంటూరులో పని చేస్తున్న రోజులవి. దీక్షితులుగారి పెద్దబ్బాయి- సూర్యనారాయణ పదమూడేళ్ళవాడు. తండ్రితో వుండి చదువుకుంటున్నాడు.

ఒకసారి దీక్షితులుగారు ఏదో పనిమీద మద్రాసు వెడుతూ "ఫలానా రోజుకు తిరిగి వస్తాను" అని కొడుక్కి చెప్పి సమయానికి రాలేకపోయారు. సూర్యనారాయణ దిగులుపడి చలంగారిని అడిగాడు "మా నాన్న ఎందుకు రాలేదు?" అని.

దానికి చలంగారు "మీ నాన్నగారు యమునాబాయ్ అనే ఆమెను తీసుకుని రామేశ్వరం పారిపోయారు, ఇంక రారు" అన్నారు.

ఆ మాట విని సూర్యనారాయణ బిక్కమొహం వేశాడు. తిండి కూడా సరిగా తినక "మా నాన్న రాకపోతే నేనెట్లా?" అన్నాడు. "నీకేం! నువ్వు మాతో వుండు. భోజనం చేసి, స్కూలుకి వెళ్ళి చదువుకుంటూ వుండు. నీకు మేమున్నాంకదా?" అన్నారు. చలంగారి మాటలు తృప్తిగా వున్నా, చిన్న పిల్లవాడు గనుక, "మా నాన్న ఎట్లా వొస్తాడో చెప్పండి." అని మళ్లా అడిగాడు.

అయితే నువ్వు మీ నాన్నగారికి ఒక ఉత్తరం రాయి—

"పూజ్యులైన నాన్నగారికి,

"మీరు వొస్తానన్న రోజుకు రాలేదు. మీరు ఇటువంటి పని చేస్తారనుకోలేదు నేను. నన్ను వొదిలిపెట్టిపోవడం మంచిపని కాదు. అమ్మకు తెలిస్తే ఏమనుకుంటుంది? ఇంత వయసు వచ్చాక ఇట్లాంటి పాడు పనులు చేయవచ్చునా? ఈ ఉత్తరం అందిన తక్షణం, ఆమెను వొదిలేసి బయలుదేరి రండి. మీ రాకకై ఎదురుచూస్తూ వుంటాను."

ఇట్లు, సూర్యనారాయణ.

దీక్షితులుగారు మద్రాసులో వుండగా ఆ ఉత్తరం అందింది. ఆయన పని ముగించుకుని గుంటూరు వొచ్చి, చలంగారితో, "ఏమండీ చలంగారూ! మీరు మరీ చిలిపివారూ, చిన్నవారూ అయిపోతున్నారు. అమాయకుణ్ణి చేసి మా వాడిని ఆటలు పట్టించారా?" అన్నారు ఆయన తమ సహజ చిరునవ్వు రేఖల్ని వెదజల్లుతూ.

## బాడ్విక్ గారితో

ఒకసారి బాడ్విక్‌గారితో (సుప్రసిద్ధ రమణ భక్తులు) "హిందువులు అనాదిగా ఆవుని పెంచి పూజించి చివరికి గోవుగా, సాధువుగా మారితే; పాశ్చాత్యులు కుక్కల్ని పెంచి కుక్కబుద్ధులు తెచ్చుకున్నారు" అన్నారు చలంగారు తమాషాకి.

—చిక్కాల కృష్ణారావు

సిద్ధాంతం? పోయినవాళ్ళంతా మంచివాళ్ళని అసలు మంచివాళ్ళే ఈ పాపపు లోకం నుంచి త్వరగా పోతారని అంటారే మరి? ఛ....ఛ....ఛ.. 'ఐడిల్ మేన్స్ బ్రైన్ ఈజ్ ఎ డెవిల్స్ వర్క్‌షాప్." అన్నారందుకే. తీరిగ్గా కూర్చుంటే, చెత్త చెత్త ఆలోచన్లు.

నా ఆలోచన్లకి "షడన్ బ్రేక్" వేసినట్లు, టేబిల్ మీదున్న టెలిఫోన్ "ట్రింగ్....ట్రింగ్"మంటూ మ్రోగింది

"సుబ్బారావేమో ఫోన్ చేసింది?" అనుకుంటూ రిసివర్ ఎత్తి పట్టుకున్నాను.

"హల్లో 4825 ఏనా?"

అవతలి కంఠం సుబ్బారావుదేనని ఇట్టే గుర్తు పట్టేశాను.

"ఔరా సుబ్బారావ్! ఏవిటి ఎక్కడనుంచి ఫోను చేస్తున్నావ్? రాజమండ్రి నుంచేనా? ఏం కాకినాడ ప్రోగ్రాం కాన్సిల్ చేసేసుకున్నావా?" సుబ్బారావుకి ఏం ప్రమాదం జరగలేదన్న సంతోషంలో ప్రశ్నమీద ప్రశ్న అడిగేశాను ఆత్రంగా.

"రాజమండ్రి ఏవిట్రా బాబు? కాకినాడనుంచే మాట్లాడుతూంట. నీ ఇంటికి ఎప్పుడో అయిదేళ్ళ క్రితం వచ్చానా? అప్పటికీ ఇప్పటికీ చాలా మారిపోయిందిరా బాబు మీ వూరు. గంటనుంచి వెతికి వెతికి.... అలిసిపోయాను. ఇంతకీ నన్నెక్కడికి రమ్మంటావో చెప్పు." అన్నాడు సుబ్బారావు.

"ఓరి వీడి తెలివి మండ! బస్సు స్టాండుకు వస్తా్రనా నేను అంటే పెద్ద పోటుగాళ్ళా. 'ఎబ్బెబ్బే కాకినాడేమన్నా మహానగరమా? నేనే వచ్చేయగల్ను బస్సు దిగి. ఇదివరకొకసారి వచ్చానుకదా నీ ఇంటికి' అన్నాడు నిన్న ఫోనులో. ఇప్పుడేమో, 'గంటనుంచి వెతికినా పట్టుకోలేకపోయాన్రా నీ ఇల్లు'అంటూ గోల." అని స్వగతంలో అనుకుని "ఇంతకీ నువ్వెక్కడ నుంచి ఫోన్ చేస్తున్నావ్?" అని అడిగాను

"ఇది కృష్ణారావుగారని అడ్వకేటు గారిల్లు. వీరి ఫోను నంబర్ 3626." అన్నాడు.

అంతే! నాకు నవ్వు ఒక్క పెట్టున వచ్చేసింది. స్వర్గీయ యస్వీ రంగారావు గారిలా బిగ్గరగా నవ్వేసి....నవ్వేసి....నవ్వేసి....ఆయాసం తీర్చుకున్నాక "ఓరీ సుబ్బారావ్, నువ్విప్పుడు ఫోనుచేస్తున్నది సరిగ్గా మా వీధిలోనే, మా యింటికి మూడుయిళ్ళవతలనుంచి" అన్నాను.

నేను ఫోను పెట్టేసి వీధిగుమ్మంలోకి వచ్చి నుంచునేటప్పటికీ, "డబుల్ రోస్ట్ పెసరట్"లా నల్లగా మాడిపోయిన ముఖంతో మా సుబ్బారావు ప్రత్యక్షం.

★